క్లుప్తంగా

బొజ్జి సేవలు మరువలేనివి



ఎటపాకలో మాజీ ఎమ్మెల్యే బొజ్జి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ఎటపాక: మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి వర్ధంతిని శనివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐవి మాట్లాడుతూ బొజ్జి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు.ఆయన స్ఫూర్తితో ప్రతీ కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు నాగేశ్వరరావు, మాధవరావు, పద్మ, హుస్సేన్, హరి, రాము, స్టాలిన్, నరేష్ తదితరులున్నారు.

వి.ఆర్.పురం: మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి వర్ధంతిని గూడెం గ్రామంలో నిర్వహించారు. నాయకులు చినబాబు, ఎంపీపీ కారం లక్ష్మీ, సత్తిబాబు, సుందరయ్య, శ్రీరామ్మూర్తి, రమేష్, తాతబాబు, నాగరాజు, భద్రయ్య, శేఖర్, ముత్యాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నియోజక అభివృద్ధికి బొజ్జి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు.

వరసిద్ధి వినాయక ఆలయంలో కల్యాణ వేడుక రేపు



ఆలయం వద్ద ఏర్పాట్లు

ఎటపాక: గన్నవరం గ్రామంలో ఉన్న వరసిద్ధి వినాయకుని ఆలయంలో సోమవారం సిద్ధి, బుద్ధి గణపతి కల్యాణ మహోత్సవం జరుపనున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఉదయం 11.20 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముందుగా ఉదయం 6 గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, కలశప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్న అన్న సమారాధన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

జి.మాడుగుల: మండల కేంద్రంలోని పాకలపాటి గురుదేవుల ఆలయంలో శనివారం పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. గురుదేవుల ఆలయ సన్నిధిలో పాకలపాటి గురుదేవుల భక్తుల సంఘం అధ్యక్షుడు మత్స్యరాస మత్స్యరాజు హోమం, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పాడేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మత్స్యరాస గాయత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.


63 మందికి వైద్య పరీక్షలు



దొరమామిడిలో వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

గంగవరం : మండలంలోని దొరమామిడి గిరిజన గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఓ.భావన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 63 మందికి వైద్య పరీక్షలు చేశారు. గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి, పలు సూచనలిచ్చారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ హెచ్‌వి విజయలక్ష్మి , గ్రామ సచివాలయ ఏఎన్ఎం పోతురాజమ్మ, ఆశ వర్కర్లు పార్వతి, తాటిశ్యామల, 104 సిబ్బంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు



సీలేరులో అయ్యప్పస్వామి రథోత్సవం

సీలేరు: సీలేరులో అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం అయ్యప్పస్వాముల వారి ఊరేగింపు మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.

నిరాశపరిచిన ఫలితాలు











ఉదయ్‌కుమార్ (966) | వి.శ్రీకాంత్ (962) | పి. రవీంద్ర (951) | పి.చరణ్ (923) | జి. జితేందర్ (918) | టి.దినేష్ (942) | ప్రమీలరాణి (930) | వీరభవాని (909) | పి.ప్రియ (923)

అరకులోయటౌన్: ఈ ఏడాది జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాలు తక్కువ శాతం నమోదయ్యాయి. గతేడాది కంటే ఫలితాలు తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి. స్థానకుల గురుకుల కళాశాలలో సెకండియర్‌లో-82 శాతం, గురుకుల పాఠశాలలో ఫస్ట్ ఇయర్-73.4 శాతం, సెకండియర్-81 శాతం, ప్రభుత్వ కళాశాలలో సెకండియర్‌లో 33.97 ఉత్తీర్ణత శాతం, సెకండియర్‌లో 63.31 ఉత్తీర్ణత శాతం నమోదైనట్టు ఉత్తీర్ణత శాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

ముంచంగిపుట్టు: మండలంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 87 శాతం, సెకండియర్‌లో 94.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కొండన్నదొర తెలిపారు.

హుకుంపేట: మండలంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 62 శాతం, సెకండియర్‌లో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనువాస్ తెలిపారు.

డుంబ్రిగుడ: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 60 శాతం, సెకండియర్‌లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాలప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్.నాయుడు తెలిపారు. కేజీబీవీలో నూరుశాతం ఉత్తీర్ణత నమోదైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.భవాని తెలిపారు.

పెదబయలు: మండలంలోని గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 66.29 శాతం, , సెకండియర్‌లో 87.77 శాతం, కేజీబీవీలో ఫస్ట్ ఇయర్ - 55శాతం, సెకండియర్-86 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు.

జి.మాడుగుల: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 31 శాతం, సెకండియర్‌లో 38 శాతం, గురుకుల కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో-78.79, సెకండియర్‌లో-90.97 శాతం, కేజీబీవీలో ఫస్ట్ ఇయర్-58 శాతం, సెకండియర్‌లో-91 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రిన్సిపాళ్లు గౌరీశంకర్, పారయ్య, కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మ తెలిపారు.

కొయ్యూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 95 శాతం, సెకండియర్‌లో 98 శాతం, కేజీబీవీలో ఫస్ట్ ఇయర్-87 శాతం, సెకండియర్-నూరుశాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఎస్‌వో పరిమళ తదితరులు తెలిపారు.

సీలేరు: సీలేరులో ఫస్ట్ ఇయర్‌లో-80, సెకండియర్‌లో-78 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు తెలిపారు. ఎంపీసీలో పి.పావని(798), పి.సంకీర్తన (770), ఫస్ట్ ఇయర్‌లో కె.సౌజన్య (416) మార్కులు సాధించినట్టు తెలిపారు.

రంపచోడవరం: రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 85.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.



శ్రీసునంద(470)



ఎం.అబెల్ (448)

ఇందులో సెకండియర్‌లో 897 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 767 మంది విద్యార్థులు పాసయ్యారు. చింతూరు ఏపీఆర్ కళాశాల నుంచి 73 మంది పరీక్షలు రాయగా 49 మంది ఉత్తీర్ణులైనట్టు అధికారులు తెలిపారు. రంపచోడవరం, చింతూరు, కూనవరం గురుకుల కళాశాలల్లో 74.51 శాతం, 67.12 శాతం, 98.02 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు పేర్కొన్నారు

చింతూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 24.2 శాతం , సెకండియర్‌లో 46.9 శాతం, ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు.

కూనవరం: మండలంలోని కేజీబీవీలో ఫస్ట్ ఇయర్‌లో-41 శాతం, సెకండియర్‌లో-83 శాతం, ప్రభుత్వ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో- 40 శాతం, సెకండియర్‌లో-75 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు.

రాజవొమ్మంగి: మండలంలోని గురుకుల కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో- 58 శాతం, సెకండియర్‌లో-77 శాతం, ప్రభుత్వ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో-69 శాతం, సెకండియర్‌లో-50 శాతం , టెన్ ప్లస్ స్కూల్‌లో 50 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు.

వై.రామవరం: మండలంలోని గురుకుల కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో-73.35 శాతం, సెకండియర్‌లో-95.,65 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రిన్సిపాల్ ఎస్.వసంతకుమారి, మాజీ ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ తెలిపారు.

గంగవరం: మండలంలోని ప్రభుత్వ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో-10 శాతం, సెకండియర్‌లో-53 శాతం, కేజీబీవీలో ఫస్ట్ ఇయర్-68 శాతం, సెకండియర్‌లో-87 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు.

ఎటపాక: నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకండియరల్‌లో-50 శాతం, ఫస్ట్ ఇయర్‌లో-16శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు

అడ్డతీగల: జెడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ టూలో సెకండియర్‌లో- నూరు శాతం, ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని ఫస్ట్ ఇయర్, సెకండియర్‌లలో అత్యల్ప ఉత్తీర్ణత శాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.



పి.రామ్‌చరణ్ (854)



కె. అరుణ(826)



పి. చైతన్య, (870)



సీదరి లావణ్య(849)

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

రంపచోడవరం: రంపచోడవరంలోని నారాయణగిరిపై వెలసిన వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆదివారం నుంచి 16వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ ఈఓ ఎస్‌వీఎస్ మూర్తి తెలిపారు. శనివారం ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ట, చతుస్థానార్చన , నివేదిన తదితర కార్యక్రమాలు జరిగాయి.

కాంపోనెంట్ నిధుల మళ్లింపు సరికాదు

రంపచోడవరం: ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొంనెంట్ నిధులను రంపచోడవరం ఏజెన్సీకి ఖర్చు పెట్టకుండా వేరే నియోజకవర్గానికి మళ్లించడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మట్ల వాణిశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేతనదారులకు 100 రోజుల పనిదినాలు కల్పించడం లేదన్నారు.

వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనిల్ కుమార్

వి.ఆర్.పురం: వడదెబ్బ తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ అనిల్‌కుమార్ శనివారం చెప్పారు. వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలో ఉంచాలి, చల్లని ద్రావణాన్ని తాగించాలని సూచించారు. అధిక ఎండలో బయటకు రావొద్దన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాలి



చిన్నారులతో మాట్లాడుతున్న ఎంఈవో-2 మల్లేశ్వరరావు

గంగవరం : ఐదేళ్ల నిండిన తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో-2 టి.మల్లేశ్వరరావు తల్లిదండ్రులను సూచించారు. మండలంలోని లక్కొండ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఐదేళ్ల నిండిన చిన్నారులను సమీప పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందిని ఆయన సూచించారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీఎంసీ చైర్మన్ సరస్వతి, లక్కొండ పాఠశాల హెచ్‌ఎం రఘుబాబుదొర, ఉపాధ్యాయులు సుజాత, నాగదేవి, అంగన్‌వాడీ వర్కర్ రమణమ్మ తదితరులున్నారు.

ట్యాంకరుతో నీటి సరఫరా



అంతర్లలో ట్యాంకరు ద్వారా నీటి సరఫరా

చింతపల్లి: మండలంలోని అంతర్ల గ్రామంలో ట్యాంకరు ద్వారా తాగునీటి పంపిణీ చేపట్టారు. గత నెల రోజులుగా మంచినీటి సరఫరా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం వద్ద ఖాళీ బిందెలతో స్థానిక మహిళలు ధర్నా కార్యక్రమం చేపట్టారు. దీంతో సర్పంచ్ దురియా పుష్పలత స్పందించి కార్యదర్శి శ్రీధర్‌లు శనివారానికి మంచినీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు గ్రామంలో పైపులైన్ మరమ్మతులు చేపట్టేవరకూ ట్యాంకరు ద్వారా పంపిణీకి చర్యలు చేపట్టారు. పీసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కవడం ఈశ్వరరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి ఆర్థికసాయమందిస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని లాగరాయి గ్రామానికి చెందిన గుమ్మిడి వెంకటరమణ కుటుంబాన్ని అతని స్నేహితులు శనివారం పరామర్శించి ఆర్థక సహాయం అందజేశారు. ఇటీవల అడ్డతీగల మండలం జడేరు వద్ద వెంకటరమణ మోటారు సైకిల్‌పై రాజమహేంద్రవరం నుంచి స్వగ్రామం వస్తుండగా ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలు కాగా ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరంలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు అతని స్నేహితులు శ్రీనివాస్, దొరబాబు, నాగరాజు, అప్పారావు, సుబ్బరావు, విజయ్, ధర్మరాజుతో పాటు ఏజెన్సీ డీఈఓ వై. మల్లేశ్వరరావు వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించి రూ. 45వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

గ్రామాల్లో సమస్యలు గుర్తించండి

- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



నాయకులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అనంతగిరి(అరకులోయటౌన్): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించాలని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మండల నాయకులకు సూచించారు. మండలంలోని కాశీపట్నంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశమయ్యారు. కాశీపట్నంలో డ్రైనేజీ సమస్య , తాగునీటి ఎద్దడి అధికంగా ఉన్న గ్రామాల వివరాలను ఎంపీపీ శెట్టి నీలవేణి, పార్టీ మండల అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పాగి అప్పారావు తదితరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి రామస్వామికి సూచించారు. కాశీపట్నంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.3 లక్షలు మండల పరిషత్ నిధులు కేటాయించినట్టు ఎంపీపీ శెట్టి నీలవేణి ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ప్రతీ ఒక్కరు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనలో సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని గుర్తించి పోరాడాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేక ప్రజలు నష్టపోతున్నారని అటువంటి వారికి అండగా ఉంటూ కూటమి ప్రభుత్వాన్ని ఎండ గట్టాలన్నారు. రియల్ దందా చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. భవిష్యత్‌లో వీటిపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాయకులు సన్యాసినాయుడు, జానకిరామ్, కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగాలమ్మ తల్లి జాతర



గంగాలమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

అడ్డతీగల: మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పవనగిరిపై గంగాలమ్మ జాతర మహోత్సవం శనివారం నిర్వహించారు. పవనగిరి వ్యవస్థాపకుడు తణుకు వెంకటరామయ్య ఆధ్వర్యంలో వేదపండితులు భాస్కరశర్మ పౌరోహిత్యంలో వేద మంత్రాల నడుమ గంగాలమ్మకి ప్రత్యేక పూజలు జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు చేతుల్లో అమ్మవారి ఘటాన్ని ఉంచుకుని పూజలు చేశారు. అనంతరం ఆ ఘటాలను నెత్తిన ధరించి డప్పు వాయిద్యాల నడుమ అడ్డతీగలలో గ్రామోత్సవం నిర్వహించారు. సోమాలమ్మను దర్శించుకుని పవనగిరికి చేరుకున్నారు. గంగాలమ్మకు పవనగిరి క్షేత్రం తరపున గ్రామాల వారీగా అమ్మవారి ఘటం, పుట్టింటి చీర, సారె, పూజాద్రవ్యాలను ఉచితంగా అందజేశారు. ఆయా సామగ్రిని తీసుకెళ్లిన గ్రామస్తులు వారి ప్రాంతాల్లో గంగాలమ్మ తల్లి జాతరను వేడుకగా నిర్వహించుకుంటారని పవనగిరి వ్యవస్థాపకుడు తణుకు వెంకటరామయ్య తెలిపారు.

గిరిజనేతరుల కట్టడాలను అడ్డుకోవాలి



మాట్లాడుతున్న పీసా కమిటీ అధ్యక్షుడు జయరాజ్

వి.ఆర్.పురం: మండలంలోని గిరిజనేతర కట్టడాలను అడ్డుకోవాలని మండల పీసా కమిటీ అధ్యక్షులు కోటం జయరాజు, పాయం సత్యనారాయణ చెప్పారు. వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరలు ఏజెన్సీలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రామారావు, కరుణాకర్, రాముడు పాల్గొన్నారు.

కేజేపురంలో బాలాంజనేయస్వామి తీర్థం



ఊరేగింపులో భక్తులు

మాడుగుల రూరల్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, కె.జె.పురం తెలకలదీపం వద్ద గల బాలాంజనేయ స్వామి తీర్థం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి స్వామి వారి శోభాయాత్ర ప్రారంభించారు. యాత్రలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన జరిపారు. గ్రామానికి చెందిన పోలీసుశాఖలో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో మజ్జిగను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయం వద్ద భైతో భజన పోటీలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 12 భజన బృందాలు పాల్గొన్నాయి. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా విశాఖకు చెందిన సత్యనారాయణ, రమణ, లక్ష్మి వ్యవహరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ వెంకటరమణ

చింతపల్లి: వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ వెంకటరమణ అన్నారు. సీఐ వినోద్‌బాబు ఆధ్వర్యంలో చింతపల్లిలో ఎస్ఐ వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనచోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ వెంకటరమణ మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా రికార్డులు, లైసెన్సు ,హెల్మెట్ విధిగా కల్గిఉండాలన్నారు.వాహనాలను పరిమితికి మించి ప్రయాణికుతో నడిపి నట్లయితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. మోటారు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు



గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినితో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు,పీడీలు

రంపచోడవరం: రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఎర్రంపాలెం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై య్యారు. రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్ -14 విభాగం, 33 కేజీల కేటగిరిలో పాల్గొన్న చోడి తవిత (ఎనిమిదో తరగతి) విద్యార్థిని గోల్డ్ మెడల్ సాధించినట్టు పీడీ సుగంధి తెలిపారు. ఈ నెలాఖరున రాజస్థాన్‌లో జరగనున్న జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్టు తెలిపారు. అండర్-15లో 58 కేజీల విభాగంలో పండా సంజన, 62 కేజీల విభాగంలో రేపల్లి కీర్తనలు బ్రోన్జ్(ఇత్తడి) పతకాలు సాధించి మెరిట్ సర్టిఫికెట్స్ పొందరన్నారు. ఆయా క్రీడాకారులను హెచ్‌ఎం.లక్ష్మి అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం



గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఉమామహేశ్వరావు తదితరులు

పాడేరు రూరల్: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరావు చెప్పారు. మండలంలో వంజంగి పంచాయతీలో ఆయన శనివారం పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో తాగునీరు, రహదారుల సమస్య వేధిస్తోందని, పక్కా గృహాలు లేవని స్థానికులు చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. బొంజుబాబు, మత్స్యరాజు, చిన్నయ్య, కనక ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

రాజవొమ్మంగి: బస్ కోసం వేచి ఉండే ప్రయాణికుల కోసం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట టాయ్‌లెట్స్ నిర్మాణం కోసం అధికారులు. స్థానిక ప్రజా ప్రతినిధులు శనివారం భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లగా ఈ ప్రాంతంలో ప్రయాణికులకు బస్‌షెల్టర్, టాయ్‌లెట్స్ తదితర సదుపాయాలు లేని సంగతి తెలిసిందే. కాగా టాయ్‌లెట్స్ నిర్మాణం కోసం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతలపూడి వెంకటమరణ స్వచ్ఛందంగా నిధులు సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో శనివారం టాయ్‌లెట్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ నరసింహమూర్తి, సర్పంచ్ రమణి, ఎంపీటీసీ సభ్యుడు గొల్లపూడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



చికిత్స పొందుతున్న శోభ, సాత్విక్



చికిత్స పొందుతున్న సత్యనారాయణ

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి శివారు కింద్ర జంక్షన్ వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు వెంటనే రాజవొమ్మంగి పీహెచ్‌సీకు తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. రాజమండ్రికి చెందిన మాడా సత్యనారాయణ, శోభ తమ బాబుతో కలసి కొయ్యూరు మండలంలోని రేవళ్ల గ్రామానికి మోటారు సైకిల్‌పై వెళుతున్నారు. కాగా జాతీయరహదారిపై గేదెలు ఒక్కసారిగా అడ్డురావడంతో వాహనం అదుపుతప్పింది.ఈ ప్రమాదంలో సత్యనారాయణ, శోభకు తల, కాళ్లు, చేతులపై బలమైన గాయాలయ్యాయి, వీరితో ఉన్న బాబు సాత్విక్‌కు స్వల్పగాయాలైనట్టు స్థానికులు తెలిపారు.

డ్రై సోయింగ్ విత్తనాలతో భూములు సారవంతం

తుమ్మపాల: పంట భూముల్లో పీఎండీఎస్ డ్రై సోయింగ్ విత్తనాలు చల్లుకోవడం ద్వారా సారవంతమైన భూములు తయారవుతాయని ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ ప్రతినిధులు వర్మ, అప్పలరాజు అన్నారు. మండలంలో వెంకుపాలెం గ్రామంలో 30 రకాల విత్తనాల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కో రైతు 25 కేజీల చొప్పున ఒక్కో ఎకరానికి విత్తనాలు వేసుకోవడం వల్ల నేల సారవంతం అవ్వడమే కాకుండా నీటి నిల్వ సామర్థ్యం, చీడపీడల నివారణ సామర్థ్యం, రసాయన ఎరువుల ఖర్చు తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు.